RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 మంగళవారం 03 సెప్టెంబర్ 2024 Digital Edition

## ప్రజల కన్నీరు చంద్రబాబు ప్రభుత్వానికి కనిపించడం లేదా?

మన సాక్షి గొంతుక డెస్క్



వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలనుచంద్రబాబు ప్రభుత్వం బేఖాతరు చేసిందని మండిపడ్డారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. అలాగే, వరద బాధితులను ఆదుకోవడంలో కూడా కూటమి సర్కార్ విఫలమైందన్నారు. వర్షాలపై ప్రభుత్వం సరైన ప్లాన్ చేసి ఉంటే ఇంత తీవ్ర పరిస్థితులు ఉండేవి కాదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ తీరుపై ప్రజలకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం వైఎస్ జగన్ పర్యటించారు. విజయవాడలోని సింగ్ నగర్ సహా పలు ప్రాంతాల్లో బాధితులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా నడుము లోతు ఉన్న వరద నీటిలో బాధితులను కలుస్తూ.. వారికి భరోసా ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'విజయవాడలోని సింగ్ నగర్లో దయనీయ పరిస్థితులు ఉన్నాయి. కనీసం తినడానికి తిండి కూడా లేదు. బాధితులకు సరిపడే బోట్లు ప్రభుత్వం ఇవ్వలేదు. చాలీచాలని విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం దారుణం. బాధితులకు రిలీఫ్ క్యాంప్లు కూడా లేవు. ఆరు రిలీఫ్ క్యాంపులు మాత్రమే ఉన్నాయి. లక్షల మంది బాధితులకు ఆరు రిలీఫ్ క్యాంపులు ఎలా సరిపోతాయి?. ఒక్కరికి కూడా ప్రభుత్వం పైసా సాయం చేయలేదు. తాగడానికి నీరు లేదు. తినేందుకు తిండి కూడా లేదు. బాధితులు ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కన్నీరు పెట్టుకుంటున్నారు. వారి కన్నీరు చంద్రబాబు ప్రభుత్వానికి కనిపించడం లేదా?.ప్రభుత్వం స్పందించాల్సిన రీతిలో స్పందించలేదు. గతంలో ఇంతకంటే ఎక్కువగా భారీ వర్షాలు కురిశాయి. కానీ మనుషులు చనిపోయిన పరిస్థితులు ఎప్పుడూ లేవు. వాయుగుండం, వర్షాలు వస్తున్నాయని ఆగస్టు 28వ తేదీనే వాతావరణ శాఖ హెచ్చరించింది. కానీ, హెచ్చరికను కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇవి ప్రభుత్వ తప్పిదం వల్ల వచ్చిన వరదలు. ప్రభుత్వ అజాగ్రత్త వల్లే వరదలు వచ్చాయి. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ నిర్లక్ష్యంపై చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. బాధితులను ఆదుకుని వారిని సౌకర్యాలు అందించాలి' అని డిమాండ్ చేశారు.

## వరద బాధితులకు ఆర్ధిక సహాయం

మన సాక్షి గొంతుక డెస్క్



రాష్ట్రంలో వర్షాలు, వరద సాయంపైముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. భారీ వర్ష సూచన ఉన్నచోట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని కలెక్టరేట్లలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర సేవల కోసం రాష్ట్రంలోని 8 పోలీసు బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహా శిక్షణ ఇవ్వాలని సీఎం తెలిపారు. వరదల వల్ల చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం రూ. 4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు జరిగిన నష్టంపై అధికారులు తక్షణమే స్పందించాలని వరదల్లో చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెలకు పరిహారం పెంచాలని అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక అందించాలనిపేర్కొన్నారు.సహాయక బృందాలు చేపడుతున్న చర్యలపై అధికారులతో సీఎం చర్చించారు. పంటనష్టం వాటిల్లిన ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేంనరేందర్రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తక్షణమే కేంద్ర సాయం కోరుతూ సీఎం రేవంత్ లేఖ రాశారు. జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ప్రధాని మోదీని కోరారు. మరోవైపు వరద ప్రభావిత జిల్లాలు ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, మహబూబాబాద్, సూర్యాపేట కలెక్టర్లలకు తక్షణ సాయం కోసం రూ. 5 కోట్లు విడుదల చేశారు.

## మహారాష్ట్ర- తెలంగాణకు రాకపోకలు నిలిపివేత

మన సాక్షి గొంతుక డెస్క్




సరిహద్దు గుండా గోదావరి ఉగ్రరూపంలో ప్రవహిస్తుండటంతో అంతరాష్ట్ర రహదారిని పోలీసులు మూసివేశారు. తెలంగాణ వైపు భారీకేడ్లు అడ్డం పెట్టి రాకపోకలను రెంజల్ పోలీసులు నియంత్రిస్తున్నారు.కందకుర్తి వద్ద అంతర్రాష్ట్ర ఫ్లైఓవర్ బ్రిడ్జిని తాకుతూ గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఇరు రాష్ట్రాలకు రాకపోకలను నిలిపివేశారు. కాగా, నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరికి వరద పోటెత్తుతోంది.మహారాష్ట్రలో అతి భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరద ప్రవాహం తెలంగాణ వైపునకు కొనసాగుతోంది. దీనికి తోడుగా మంజీరాలోను వరద ప్రవాహం పుంజుకుంటుంది. త్రివేణి సంగమం నుంచి వస్తోన్న వరద ప్రవాహం అంతర్రాష్ట్ర ఫ్లైఓవర్ వద్ద గంటగంటకు భయానకంగా కనిపిస్తోంది. గోదావరి నదిలో చారిత్రక శివాలయం మునిగి పోయింది. భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ట్విట్టర్, సోషల్ మీడియాలకే కేటీఆర్, హరీష్ రావు

మన సాక్షి గొంతుక డెస్క్



వరదలు, వర్షాలతో తెలంగాణ ప్రజలు ఇక్కట్లు పడుతుంటే సహాయక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ట్విట్టర్, సోషల్ మీడియాలకే కేటీఆర్, హరీష్ రావులు పరిమితమయ్యారనిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు ఖమ్మం, మధిర ప్రాంతాల్లోని వరద ప్రాంతాలను ఆయన పర్యటించారు.. బాధితులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు..అనంతరం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ%ొూ% వరదలు రాగానే ప్రజల్లోనే వున్నామని, సహాయ చర్యలను అందించామన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో ప్రభుత్వం కీలకంగా పనిచేసిందని, గతంలో చిన్న వర్షం వస్తే హైదరాబాద్ లో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసే వారని ఆయన అన్నారు.ఇప్పుడు హైదరబాద్ ను అద్భుతంగా తయారు చేస్తున్నామని, నష్టాన్ని అంచనా వేస్తున్నామన్నారు. ప్రజల వద్దకు వస్తే ప్రజలు తిరగబడతారని అదే సోషల్ మీడియాలో అయితే ఏదైనా చెప్పే అవకాశం ఉండటంతో వారు సోషల్ మీడియాకే పరిమితం అయ్యారని విమర్శించారు. అధికారులు కూడా మనుషులే అని రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి అభినందిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను మర్చిపోయారని, తమది గడీల పాలన కాదని, మేము గడీలకు పరిమితం కాలేదన్నారు భట్టి.

## వరద పరిస్థితులు తీవ్రంగా కలచి వేసాయి...



### తెలుగు రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందించినమాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మన సాక్షి గొంతుక డెస్క్

తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తననుతీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ.5 లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ.2.5 లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.

## వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### ప్రధానమంత్రి కి లేఖ రాసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక డెస్క్

తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లోపర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు.హైదరాబాద్లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు.

## అమరావతిలో అత్యవసర సమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక డెస్క్

ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వరాల కారణంగా ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాల్లో వరద నీరు పోటెత్తింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల ఉన్నతాధికారులతో ఆ యా శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు సోమవారం అమరావతిలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 175 వెటర్నరీ అంబులెన్స్తో పశువులకు వైద్యం అందించాలన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో జంతు వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పశువులకు వైద్య సేవలందించాలని సూచించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లకుండా రైతులను అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు కీలక సూచన చేశారు.ఇక విజయవాడ నగరంలోని బుడమేరు వాగు పొంగి ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో 163 బోట్లతో మత్స్యకారులు ముంపు ప్రాంత వాసులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సహాయక చర్యల్లో 187 మంది మత్స్యకారులు పాల్గొన్నారని వివరించారు. ఇక వరద నీరు పోటేత్తడంతో.. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లోని రైతులను వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. ఈ వర్షాలు, వరదల కారణంగా.. ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగిందని అధికారులు ఇప్పటికే అంచనా వేశారు.వరద సహాయ చర్యలపై ఉన్నతాధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వివిధ విభాగాల వారీగా ఉన్నతాధికారులకు మంత్రి నారా లోకేశ్ బాధ్యతలు అప్పగించారు

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**మన సాక్షి గొంతుక/బచ్చన్నపేట మండలం**





జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ గొప్పతనాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పరిపాలన సువర్ణ యుగముగా ప్రజలందరికీ మన్ననలు పొందారు అని, ఆరోగ్యశ్రీ 108, రెండు రూపాయలకు కిలో బియ్యం, జల యజ్ఞం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు, అనేక పథకాలు వైయస్సార్ ద్వారానే ప్రజలకు అందాయని, వైయస్సార్ పరిపాలనలో కుల,మత వర్గ విభేదాలు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, వైయస్ఆర్ లాంటి వ్యక్తి అకస్మాత్తుగా మరణించడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమం కుంటి పడ్డాయని, మరలా 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ న్యాయం జరిగేలా పరిపాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకట్ చారి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , అల్వాల ఎల్లయ్య, ఎండి మసూద్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, దాచేపల్లి నర్సింగరావు, వేముల వెంకట్ గౌడ్, ఆముదాలమల్లారెడ్డి గుర్రపు బాలరాజు, జ్యోతిభాస్కర్, గంగం బుచ్చిరెడ్డి ,దాచేపల్లి రాజయ్య, రాజేష్ ఖన్నా, ఎద్దు హరీష్, ఎద్దు నాగయ్య ,బాబు, గణపురం నాగేష్ అక్కిరెడ్డి శ్రీధర్, కొప్పుల శ్రీధర్ ఆంజనేయులు ,స్వామి,వద్ది ఎల్లయ్య, జిల్లా నరసింహారావు, నల్ల మహేందర్, గంగరబోయిన మహేందర్, పెనువెల్లి వెంకటేష్, భద్రయ్య ,శ్రీపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సేవలు మరువలేని

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బండ నాగరం గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చల్లా రమేష్ రెడ్డి లు ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన రైతు రుణమాఫీ,ఆపదలో ఉన్న వారిని ఆదుకునే 108,ఆరోగ్య శ్రీ,నిరు పేద విద్యార్యుల ఉన్నత చదువుల కోసం ఫీజ్ రి ఎంబర్స్మెంట్,రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టిన గొప్ప మనసున్న మారాజు దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్

# ఆధ్వర్యంలో బ్రెడ్స్ పంపిణీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనగాం జిల్లా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో జిల్లా ఏరియా హాస్పటల్ లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు మరియు వారియొక్క అటెండర్స్ దాదాపు 50 మందికి బ్రెడ్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జోగు భాస్కర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమాజం లో జరుగుతున్న ప్రతి ఒక్క సమస్యలపై పోరాటం చేస్తూ సీని రంగం లో వుంటూ కూడా సామజిక సమస్యల పై స్పృహ కల్గిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం తన సీని ప్రస్థానాన్ని సైతం త్యాగం చేసి రాజకీయ రంగం లోకి దిగి దశాబ్ద కాలం పాటు అనేక ఓడిదుడుకులను ఎదుర్కొని చివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా సేవలందించడం హర్షనియమైన విషయం అని పేర్కొన్నారు. ఇటువంటి తరుణం లో పవన్ కళ్యాణ్ ఇటు వంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని అభిమానుల తరుపున మనస్ఫూర్తిగా జనగామ జిల్లా తరుపున నుండి కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరి కి పేరు పేరునా ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సంతోష్,నరేంద్ర,పవన్,చేవెల్లి రమేష్,జోగు ఉదయ్,కంచర్ల పవన్ కళ్యాణ్,సాయి,మను,జంపన్న, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిన ఇల్లు

**రాగల సాయిలు లింగాల గణపురం**

**మనస్సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 2**



జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని రాగల్ల ఆనంద్ తండ్రి సాయిలు ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇంటి కప్పు గోడ కూలి ఇంట్లో సమానులు ధ్వంసం అయినవి ప్రభుత్వం దయతలిచి నష్టపరిహారం తోపాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరుచున్నాను

# శాలివాహనటకుమ్మరి సంఘం పెద్దమనిషి జాగిలాపురం బిక్షపతి

**మనస్సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 2**



జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో శాలివాహన అనగా కుమ్మరి సంగం పెద్దమనిగా జాగిలాపురం బిక్షపతి ని ఎన్నుకోవడం జరిగింది హాజరైన కుల పెద్ద మనుషులు జాగిలాపురం నరసయ్య. జె చిన్న అబ్బాయా. జె కుమార్. జె పెద్ద అబ్బయ్య. జె రమేష్. జె చిన్న బిక్షపతి. జె నరసయ్య జె పెద్ద ఉప్పలయ్య. జె సంతోష్ జె చిన్న ఉప్పలయ్య

# దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కి ఘననివాళి

**సెప్టెంబర్ 2 మన సాక్షి గొంతుక**




ఆత్మకూరు (ఎం)దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన రైతు రుణమాఫీ,ఆపదలో ఉన్న వారిని ఆదుకునే 108,ఆరోగ్య శ్రీ,నిరు పేద విద్యార్యుల ఉన్నత చదువుల కోసం ఫీజ్ రి ఎంబర్స్మెంట్,రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టిన గొప్ప మనసున్న మారాజు దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్,నాగం లక్ష్మా రెడ్డి,జన్నాయికోడే యుగేందర్,దొంతరబోయిన భాస్కర్,ఎం డి కరీం,ఎలగందుల శ్రీను,బొంత అంజయ్య,కోరే మల్లేశం,జెట్ట శ్రీశైలం,కొండపల్లి ముత్యాలు,బండ శ్రీను,చిత్తర్ల అనిల్,తొండల అనిల్,గడ్డం హరీష్,పంజాల వివేక్,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఫౌండేషన్ ఏర్పాటు

**వైయస్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట వైయస్ 15వ వర్ధంతి సందర్భంగా, వైయస్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్, ఘనంగా నివాళులర్పించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ,మహానేత రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఆంధ్ర ఉమ్మిడి సీఎంగా ఉన్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదోడికి అన్నం పెట్టే విధంగా రైతులు తలెత్తుకునే విధంగా పేదోడి బిడ్డకు వరంగా చదువుకు అయ్యే ఖర్చును భరించి అదేవిధంగా, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి, ప్రతి ఒక్కరికి వైద్యం అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని, జల యజ్ఞం అనే పేరుతో లక్షలాది రైతు కుటుంబాలకు నిరంధించిన గొప్ప మహానేత వైఎస్ఆర్ అని అలాంటి మహానుభావుడి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ పేరు మీద వైయస్సార్ ట్రస్టు వైయస్సార్ పౌండేషన్ స్థాపించబడింది అని కొంతమంది పేదవాళ్ళు కోసమే ఏర్పాటు చేయనైనదని , వైఎస్ఆర్ ఫౌండేషన్ తరపున పేదవారికి సహాయం చేయడానికి వైఎస్ఆర్ ఫౌండేషన్ రాబోయే రోజుల్లో ముందు ఉంటదని అన్నారు, మరికొద్దిరోజుల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ కలిసి ఈ 15 సంవత్సరాల్లో మహానేత మరణం తర్వాతచేసిన సేవ కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ఈ వైఎస్ఆర్ ఫౌండేషన్ గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పుతూ ఈ ఫౌండేషన్ తెలంగాణలో సేవలు అందిస్తామని. రాబోయే రోజుల్లో వైయస్సార్ బిడ్డ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్ర రాష్ట్రంలో మరోసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా మా వైయస్సార్ ఫౌండేషన్ తరపున సేవలందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 2**



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామంలో తాగునీటి సమస్య గురించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన తక్షణమే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బోర్ బండిని పంపించి బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. భగవంతు రెడ్డి. రఘురాం రెడ్డి. మోహన్ రెడ్డి. జి రవీందర్ రెడ్డి. గొల్ల సాయిలు. గాజుల అంజిలయ్య. గాజుల మల్లప్ప. గాజుల కృష్ణయ్య. గాజుల గోపాల్ డబ్బా. దోమ గోవర్ధన్ రెడ్డి. టి మహిపాల్ రెడ్డి. పల్లె మహిపాల్ రెడ్డి. బోయిని మల్లేష్. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం ఖాయం..**

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కావటి ముత్యాలు యాదవ్...**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:**



ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని,దేశ సమైక్యత ప్రజా సంక్షేమం దేశ భద్రత నరేంద్ర మోడీతోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు యాదవ్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు,కత్తుల లక్ష్మి అన్నారు.సోమవారం రఘునాథ్ పల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పుప్పల వేణు కుమార్,మంద వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ పదివేల సభ్యత్వాలను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం ఖాయమని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముత్యాల లత,రఘునాథ్ పల్లి మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, రేణుక,రమ్య, భాగ్యలక్ష్మి,సత్తమ్మ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి నివాళులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం లేబర్ అడ్డాలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు %డ% అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా ఉన్నంతకాలం జనగామ ప్రజల ఇబ్బందులు తొలగిపోవు

బీజేపీ జనగామ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు నాయక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా ఉన్నంతకాలం జనగామ ప్రజల ఇబ్బందులు తొలగిపోవని,వారికి ప్రాంతాలపై అవగాహనా రాహిత్యంతో అభివృద్ధి కుంటుపడుతుందని బీజేపీ జనగామ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు నాయక్ విమర్శించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం ఉదయం జనగామ హుస్నాబాద్ రోడ్డు మీద గానుగు పహాడ్ కల్వర్టు వద్ద ఉన్న ప్రత్యామ్నాయ రోడ్డు తెగిపోయిందని దీనితో కల్వర్టు మీద వంతెన నిర్మించే వరకు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని దీనికి ప్రజా ప్రతినిధులు,అధికారులు పూర్తి బాధ్యత వహించాలని గత ఐదు సంవత్సరాల నుండి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతం అవుతున్న కూడా ప్రజా ప్రతినిధులకు,ఉన్నతాధికారులకు, దున్నపోతు మీద వాన పడినట్టు అయ్యిందన్నారు.వర్షాలు పడ్డప్పుడు తూతూ మంత్రం చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపే పనులను పట్టించుకోకపోవడం వల్ల ఈరోజు ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని దుయ్యబట్టారు.గతంలో అధికారులకు,ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ప్రజా ప్రతినిధులు,అధికారులు ఏ రోజు కూడా రివ్యూ మీటింగ్ పెట్టకుండా అభివృద్ధిని గాలికి వదిలేసారని వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు.జనగామ నియోజకవర్గంలో స్థానికేతరులు ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గాన్ని గాలికి వదిలి వ్యాపారాలు,ప్రభుత్వ భూములను, చెరువులను,కుంటలను కబ్జాలు చేసి కాలేజీలు,ఆసుపత్రులు కట్టడం మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గం మీద లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.స్థానికేతరులు ఎమ్మెల్యే గా గెలవడం వల్ల జనగామ అభివృద్ధి ఆమడ దూరం లో నిలిచిపోయింది అన్నారు.ఈ వర్షాకాలం గ్రామాలలో వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు డెంగ్యూ,మలేరియా విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు.వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు.

# బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్ధయ్య గౌడ్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(సెప్టెంబర్,02) :**



బిసి కుల గణను చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్ధయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జనగామ కలెక్టరేట్లో బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దూడల సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల కోసం ఉద్యమించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర జనాభాలో బిసిలే అత్యధికం కాని రిజర్వేషన్లు మాత్రం అన్ని సామాజిక వర్గాల కంటే అత్యల్పంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేన్లు దక్కడం లేదని,అగ్ర కులాలకు ఏ రిజర్వేషన్లు లేకుండానే రాజకీయ రంగంలో యాభై శాతం వాటా దక్కుతుందని విమర్శించారు.విద్య,ఉద్యోగాల్లో అగ్రకులాల జనాభా ఏడు శాతం ఉంటే ఇడబ్ల్యుఎస్ పేరుతో 10శాతం రిజర్వేషన్లు కల్పించారని,బిసిల జనాభా 60శాతం ఉంటే రిజర్వేషన్లు మాత్రం 18శాతం నుండి 23శాతం వరకు మాత్రమే దక్కుతుంద న్నారు.తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కుల గణన ప్రారంభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు 42శాతం పెంచాలని,బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జాతీయ జనాభా లెక్కలతో పాటు బీసీ కుల గణనను చేపట్టాలని,బిసిలకు రాజ్యాంగ బద్దమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలేంద్ర శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపిటిసి సింగారి ప్రశాంత్ యాదవ్,జనగామ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కూరాకుల నాగరాజు,జనగామ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి యాసారపు కరుణాకర్,సాంబరాజు జంపన్న, శైలేంద్ర మధు,కర్రే పరుష రాములు, యాసారపు కృష్ణంరాజు,యాసారపు పర్శరాములు,మునిగే కళ్యాణ్ కుమార్ తదితరులకు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:**



రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు మరియు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు.చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ,సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు.అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా,ప్రజలకు,మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు.ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషకులు దాదాపు 3 సం"లు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు.హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు,నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరప్రసాద్,ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.